శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త





## అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపించాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 17, ప్రభాతవార్త** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు నుంచి వచ్చిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన సమావేశపు హాల్‌లో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాథ్, డిఆర్వో వెంకట నారాయణమ్మ, జడ్పీసీఈఓ బి.చిరంజీవి సోమవారం ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు ఇచ్చి త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై ఇచ్చే అర్జీలను చదివి అర్థం చేసుకుని శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. అవసరమైతే అర్జీ దారుల వద్దకు వెళ్లి మాట్లాడి నాణ్యమైన పరిష్కారం చేయాలన్నారు. సమస్యలు సక్రమంగా పరిష్కరించకపోతే రీఓపెన్ అవుతాయని, రీఓపెన్ కాకుండా చూడాలన్నారు. సమస్యలు పరిష్కారంలో జిల్లా అధికారులు, నోడల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సుస్మితా, డీఈఓ గంగాభవాని, సర్వే ఏడీ హనుమాన్ ప్రసాద్, పీడీ హౌసింగ్ నాగరాజు, డీడీ సోషల్ వెల్ఫేర్ రమేష్, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య, సంక్షేమాధికారులు నిర్మలాదేవి, పరిమళ రెసిడెన్షియల్ స్కూల్ కోఆర్డినేటర్ హేమలత, జిల్లా రిజిష్ట్రార్ బాలాంజనేయులు, ఐసీడీఎస్ పీడీ, ఎస్ఈ, ఇరిగేషన్, డీఎస్ఓ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రూ.67 లక్షల రూపాయల సెల్‌ఫోన్ల రికవరి



**నెల్లూరు క్రైమ్, జూలై 17, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ సమావేశం నందు మొబైల్ హంట్ ద్వారా రికవరి చేయబడిన 270 సెల్‌ఫోన్లను బాధితులకు జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోన్ పోగొట్టుకున్న ప్రజలు స్టేషన్‌కు వెళ్లకుండా ఎఫ్ఐఆర్ నమోదు కాకుండానే కేవలం వాట్సప్ నెంబరు ద్వారా మొబైల్ హంట్ అనే యాప్‌లో మెసేజ్ చేయడం వల్ల వాటిని రికవరి చేసి త్వరగా బాధితులకు అందిస్తున్నామని ఇప్పటి వరకు మూడు దఫాలుగా రూ.1.6 కోట్ల విలువ కలిగిన సెల్‌ఫోన్లను అందించినట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లా ప్రజలు ఎవరు కూడా బిల్లులు లేకుండా, సెకండ్ హ్యాండ్ ఫోన్ కొనవద్దని పేర్కొన్నారు. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను అందించిన జిల్లా ఎస్పీకు బాధ్యులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఫోన్ పోగొట్టుకున్న బాధితులు 9154305600 అనే నెంబరుకు వాట్సప్ మెసేజ్ చేయడం వల్ల వారికి ఒక లింకు వస్తుందని, దాన్ని ఓపెన్ చేసి లింక్‌లో అడిగిన వివరాలను నమోదు చేసిన తర్వాత ఆటోమేటిక్‌గా కంప్లైంట్ రిజిష్టర్ అవుతుందని తెలిపారు. అనంతరం నెల్లూరు జిల్లా పోలీసులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని పోయిన ఫోన్ రికవరి చేసి బాధితులకు అందజేయడం జరుగుతుందని ఫోన్‌లను రికవరి చేయడంలో ప్రతిభ చూపించిన సిబ్బందిని ప్రత్యేకంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) హిమవతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై ఇక హామీలొద్దు...ఆచరణే కావాలి

**కావలి, జులై 17 ప్రభాతవార్త** ఎస్సీ వర్గీకరణపై ఇక నేతల హామీలక్కరలేదని, ఆచరణే సాధ్యం కావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో మాతమ్మ గుడి వద్ద విశ్వరూప మహాసభ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ,సామాజిక సమానత్వం కోసం ఎన్నో సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నామన్నారు. కేంద్రంలో వున్న పెద్దలు ఎస్సీ వర్గీకరణకు ఇప్పటి వరకు హామీలు ఇచ్చారే తప్ప పార్లమెంటులో బిల్లు పెట్టలేదన్నారు. రాష్ట్రాల్లోని పార్టీల నేతలు కూడా హామీలకే పరిమితమయ్యారే కానీ ఎస్సీ వర్గీకరణ అమలుకు చర్యలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. అందుచేత ఇక హామీలు అక్కరలేదని ఆచరణే కావాలని డిమాండ్ చేస్తూ చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభ సన్నాహక సభ నిర్వహించేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించేందుకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఈ సభకు వేలాదిగా మాదిగలు తరలివచ్చి జయప్రదం చేయాలని మందాకృష్ణమాదిగ కోరారు. ఈ సమావేశంలో ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి శ్రీనివాసమాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు, మందా పెంచలయ్య, జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్, నియోజకవర్గ కన్వీనర్ అక్కిలిగుంట ఏసు, మహిళా అధ్యక్షురాలు గ్యారా జానకి,ముసునూరు ఎమ్మార్పీఎస్ నాయకులు మందా మల్లికార్జున, మందా మహేష్, మందా సురేష్, ఎమ్మార్పీఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు చేవూరు కిరణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మందాకృష్ణ మాదిగకు భారీ స్వాగత సత్కారాలతో హోరెత్తించారు. బాణాసంచా పేల్చారు. పూలవర్షం మధ్య మందాకృష్ణ మాదిగ నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## సమిష్టి సహకారంతో జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి

### -అక్టోబరులో "ఆడుదాం ఆంధ్రా" పోటీల నిర్వహణ
### -గ్రామస్థాయిలో నాణ్యమైన క్రీడాకారులను తయారుచేయడమే లక్ష్యం
### -త్వరలో మెగళ్లపాల్లెం క్రీడాప్రాంగణం ప్రారంబోత్సవం
### -డిఎస్ఏ ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి నాగరాజకుమారి



**నెల్లూ్లరు,జులై17 ప్రభాతవార్త-విద్య** సమిష్టి సహకారంతో జిల్లాలో క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తామని జిల్లా క్రీడాప్రాదికారసంస్థ ముఖ్య కార్యనిర్వహణ అధికారిని వి.నాగరాజకుమారి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్థానిక డిఎస్ఏ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు క్రీడల అబివృద్ధికి క్రీడాప్రాధికార సంస్థ ఉద్యోగులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడా అసోసియేషన్స్, అందరి సహకారం తమకు కావాలన్నారు. గ్రామాస్థాయినుండి నాణ్యమైన క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అక్టోబరు నుండి గ్రామీణ, మండల, జిల్లా స్థాయిల్లో ఆడుదాం ఆంధ్రాపోటీలను నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇందులోభాగంగా 17 సంవత్సరాలు నిండిన వారికి కోకో, కబ్బడీ, బాడ్మింటన్,క్రికెట్, వాలీబాల్ వంటి క్రీడల్లో పోటీలు నిర్వహించటం జరుగతుందని, జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశంతోపాటూ నగదు పురస్కారాలను ప్రభుత్వం అందించనుందని తెలిపారు. ఈపోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులను, కోచ్‌లను సిద ్ధంచేస్తున్నామని, త్వరలోనే ఈ పోటీలకు సంభందించిన పూరి ్తస్థాయి వివరాలను వెల్లడిస్తామని ఆమె తెలిపారు. అలాగే నెల్లూరురూరల్ మెగళ్లపాలెంలో 150 ఎకరాల్లో ప్రతిష్టాత ్మకంగా ఏర్పాటుచేస్తున్న క్రీడా ప్రాంగణంలో తోలి విడద పనులు 95శాతం మేర పూర్తి అయ్యాయన్నారు. సుమారు 8 కోట్ల రూపాయలతో నిర్మించిన మల్లి పర్పస్ ఇండోర్ స్టేడియం విద్యుదీకరణ పనులు పూర్తి అవ్వగానే ప్రారంబోత్సవం నిర్వహించి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ ఇండోర్ స్టేడియంలో షటిల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్‌కోర్టుల నిర్మాణాలు పూర్తిఅయ్యాయని, 7 కోట్ల రూపాయాలతో సింథటిక్ ట్రాక్ ఏర్పాటుకు ప్రతిపాధనలు శాప్ కు పంపించటం జరిగిందన్నారు. అనుమతులు రాగానే ఆ నిర్మాణ పనులుకూడా ప్రారంభించి త్వరతిగతిన పూర్తిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టంచేశారు. ఏదైనా సమస్యలు ఉంటే జిల్లా లోని క్రీడాకారులు, క్రీడా అసోసియేషన్స్ నిర్వాహకులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రొయ్యల గుంటలో పశ్చిమబెంగాల్ వాసి మృతి

**బిట్రగుంట, జులై 17 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎస్వీపాళెం రొయ్యల గుంట వద్ద పశ్చిమబెంగాల్‌కు చెందిన మైదుల్‌మిస్త్రీ(26) మృతి చెందినట్లు బిట్రగుంట ఎస్ఐ శేఖర్‌బాబు తెలిపారు. రొయ్యల గుంటల యజమాని దాసరి గోపి ఫిర్యాదు మేరకు ఈ నెల 16వ తేదిన రొయ్యల గుంట వద్ద కూలి పనుల కోసం నలుగురు వ్యక్తులను పశ్చిమబెంగాల్ నుంచి తీసుకొచ్చామని అందులో ఒక వ్యక్తి కనపడకపోవడంతో గాలించగా గుంటలో పడి మృతి చెందినట్లు గుర్తించారని తెలిపారు. ఈ విషయాన్ని కావలి రూరల్ సిఐ రాజేష్‌కు తెలియజేయగా ఆయన సంఘటన స్థలాన్ని పరిశీలించారన్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించామని తెలిపారు. ఈ విషయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు తెలియజేశామని తెలిపారు.

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 17, ప్రభాతవార్త** బడికి వెళ్లే వయస్సు గల పిల్లల్లో ఏ ఒక్కరూ కూడా బడి బయట ఉండకూడదని, అందరూ బడికి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీఓలు, ఎంఈఓలు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలో జరుగుతున్న మన బడి, నాడు-నేడు అభివృద్ధి పనుల పురోగతి, జగనన్న విద్యా కానుక, కిట్లు పంపిణీ, ఐఎఫ్‌పీడిజిటల్ బోర్డ్స్ ఏర్పాటు, జగనన్న గోరుముద్ద, కార్యక్రమం అమలు తదితర అంశాలపై సమీక్షించి పలు ఆదేశాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ 1 నుండి 12వ తరగతి చదివే పిల్లలందరూ బడిలోనే ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. క్షేత్రస్థాయిలో విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, వాలంటీర్లు బాధ్యత వహించి బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలలను, జూనియర్ కళాశాలలను భాగస్వాములు చేసి మిషన్ మోడ్‌లో నూటికి నూరుశాతం ఈ కార్యక్రమం అమలు జరగాలని స్పష్టం చేశారు. మండలాల వారీగా మన ఒడి, నాడు-నేడు కింద జరుగుతున్న పనుల పురోగతిపై సమీక్షిస్తూ పాఠశాలల్లో, జూనియర్ కళాశాల్లో పెండింగ్‌లో ఉన్న రెండో విడత నాడు-నేడు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జూనియర్ కళాశాలలకు సంబందించి జిల్లా ఒకేషనల్ అధికారి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని పెండింగ్ లో ఉన్న రెండోవిడత నాడు-నేడు అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా వొకేషనల్ అధికారిని ఆదేశించారు. ఈ నెలాఖరు నాటికి వంద శాతం జగనన్న విద్యా కానుక కిట్స్ పంపిణీ జరగాలని, ఈనెలాఖరు నాటికి పెండింగ్ ఉన్న సంబంధిత ఎంఈఓలు, ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్, వెల్ఫేర్ అసిస్టెంట్స్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐఎఫ్‌పీ డిజిటల్ బోర్డ్స్ ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మండల విద్యాశాఖాధికారులను ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద కార్యక్రమం పటిష్టంగా అమలు జరగాలని, స్కూల్స్ కు వచ్చే పిల్లలందరూ మధ్యాహ్న భోజనం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విద్యాశాఖాధికారులను ఆదేశించారు.మున్సిపల్ ప్రాంతాల్లో జగనన్న గోరుముద్ద కార్యక్రమం పటిష్టంగా అమలు జరిగేలా శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసీ ఉషారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ పంచాయతీ రాజ్ ఎస్ఈలు రంగవరం ప్రసాద్,అశోక్‌కుమార్; ఐటీడీఏ పీఓ మందారాణి, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, జిల్లా వొకేషనల్ అధికారి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నెల్లూరు క్రైమ్, జూలై 17, ప్రభాతవార్త** నగరంలోని స్థానిక ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి సోమవారం నిర్వహించారు. ఈ స్పందనలో 105 ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వైట్ కాలర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నమోదైన కేసులలో అలసత్వం లేకుండా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. హత్య, అనుమానస్పద మరణాల కేసులలో లోతైన దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలికితీయాలని సూచించారు. చిన్నపాటి మనస్పర్ధలతో భార్యభర్తలు మధ్య గొడవలు ఏర్పడి కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్న.. ఫిర్యాదులలో ఓపికగా కౌన్సెలింగ్ నిర్వహించి, పరిష్కారం చూపాలని సిబ్బందికి తెలిపారు. గృహహింస, వరకట్నం, భర్తలను కోల్పోయిని ఒంటరి వమిళలు, మహిళా వేదింపుల ఫిర్యాదులలో తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్స్, దివ్యాంగుల ఫిర్యాదులను మానవతాదృక్పధంతో పరిశీలించి పరిష్కరించేలా రైతులు దగ్గర ధాన్యం కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించకుండా వేదింపులకు గురి చేసే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొని, రైతులకు భరోసా కల్పించాలని స్టేషన్ సిబ్బందికి సూచించారు. స్పందన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేసేలా ఆదేశాలు జారీ చేశారు. స్పందనలో ఆన్‌లైన్, అనధికార చీటీలు, ప్రేమపేరుతో మోసం, కుటుంబ కలహాలు నమోదైన కేసులలో పురోగతి, తల్లిదండ్రులు వేదింపులు, భర్త/అత్తారింటి వేదింపులు, భూ ఆస్తి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఇతర వివరాలు, సమస్యల ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్), క్రైమ్, దిశ డీఎస్పీ, ఏఆర్ డీఎస్పీ, ఎస్‌బీ సీఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15 మందికి డయేరియా - గ్రామాన్ని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ





**బుచ్చి జులై 17 ప్రభాతవార్త** మండలంలోని ఇస్కపాలెం పల్లాప్రోలు గ్రామాన్ని డిఎంఅండ్‌హెచ్‌ఓ పెంచలయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత నాలుగురోజుల నుండి పల్లాప్రోలు గ్రామంలో అనేక మందికి డయోరియా రావడం జరిగిందని ఆయన తెలిపారు. వెంటనే వారికి వైద ్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ్గ్రామంలో నీటి శ్యాంపుల్స్ తీయడం జరిగింది.దీనికి గల కారణం కూడా విచారిస్తున్నామని చెప్పారు. 15 మందికి వాంతులు విరోచనాలు కావడం జరిగింది. వారికి వైద్యం అందించడం జరిగిందని తెలిపారు. అన్ని రకాలుగా మందులు, సెలైన్లు పెట్టి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. అవసరమైన వారిని నెల్లూరు జిజిహెచ్‌కి తరలిస్తామని అన్నారు.అలాగే బుచ్చిరెడ్డిపాలెం వైద్యశాలకు కూడా తరలిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు కాచిన నీరు త్రాగాలి,వేడివేడి బోజనం చేయాలని సూచించారు. గ్రామంలో పూర్తి స్థాయిలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని అన్నారు.గ్రామంలో ఇటీవల ఓ కార్యక్రమం జరిగిందని ఫుడ్‌పాయిజన్ కూడా అయినట్లు తెలుస్తుందని చెప్పారు. గ్రామాన్ని తహసిల్దారు సుధీర్‌బాబు, ఎంపిడిఓ పెంచలశ్యామ్ ఎప్పటికప్పుడు పరిశీలించి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ కార్యదర్శి కావేరి, ఆర్‌డబ్ల్యుస్ అధికారులు గ్రామాన్ని సందర్శించి వాటర్ క్లోరినేషన్ కూడా చేయించారు.

# ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై 17, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని ఫిర్యాదులు పున రావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థకమీషనర్ వికాస్ మర్మత్ సూచించారు. కార్యాలయంలోని ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో కమీషనర్ పాల్గొని డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన ఫోన్ కాల్స్‌ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను కమీషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి సూచించిన గడువులోగా నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుంచి నేరుగా అర్జీలను కమీషనర్ స్వీకరించారు. అందుకున్న సమస్యలకు నిర్ధిష్ట గడువులోపు పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని ఆదేశించారు. జగనన్నకు చెబుదాం 1902, స్పందన ఏపీ సేవా పోర్టల్‌లను నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉన్నతాధికారులు ప్రతిరోజు మూడు సార్లు పరిశీలించుకోవాలని, ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా జాగ్రత్తలు హించాలని సూచించారు. స్పందన ఎండార్స్‌మెంట్ అందరికి అర్థమయ్యేలా ఉండాలని, సెక్షన్లు టెక్నికల్ విషయాలను పెందుపరచాలని కమీషనర్ సూచించారు. జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులందరికి సంక్షేమాన్ని అందించేందుకు నగర పాలక సంస్థ పరిధిలోనిఅన్ని సచివాలయాల కార్యదర్శులను సమన్వయం చేసుకుని సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. స్పందన సమస్యల పరిష్కారం తీరును పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలు అర్జీదారునితో నేరుగా విచారణ చేస్తున్నాయని, నగర పాలక సంస్థ సంబంధిత విభాగం అధికారి, సచివాలయ కార్యదర్శి ఫిర్యాదుదారుని కలిసి శాశ్వత పరిష్కారం అందించాలని సూచించారు. స్పందన సమస్యలు పునరావృతం కాకుండా అధికారులంతా కృషి చేయాలని సూచించారు. స్పందన వేదికలో అందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని విభాగాల ఉన్నతా ధికారులు తమ విభాగాల పనితీరును మెరుగు పరిచేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించు కోవాలని సూచించారు. విభాగాల ఉన్నతాధికారులు వారంలో తమకు కేటాయించిన 4 సచివాలయాలను తప్పని సరిగా తనిఖీచేసి రికార్డులను పరిశీలించాలని, నోటీసు బోర్డుల ద్వారా సమాచారం ప్రజలకు అందేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. స్పందన వేదికలో అందుకున్న అన్ని సమస్యలకు పార దర్శకమైన పరిష్కారాన్ని సూచించిన గడువులోగా అందించేందుకు అన్ని విభాగాల అధికారులు కృషి చేయాలని కమీషనర్ కోరారు. నగరపాలకసంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కోటికుంకుమార్చనకు కలెక్టర్‌ను ఆహ్వానించిన చైర్మన్

**బుచ్చి జులై 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో ఈనెల 19 నుండి 29 వ వరకు కోటికుంకుమార్చన జరగనుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏం హరినారాయణని ,జిల్లా ఎస్‌పి సిహెచ్ తిరుమలేశ్వర్‌రెడ్డిని, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మనాద్‌ని, అడిషనల్ ఎస్‌పిని, డిఆర్‌ఓ వి.నారాయణమ్మని, రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డిని, జిల్లా పరిషత్ సిఇఓని ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవార్ల శేషవస్త్రములు, ప్రసాదాలు అందించి వారిని కోటికుంకుమార్చన మహాయజ్ఞానికి ఆహ్వానించారు. ఆయన వెంట ఆలయసిబ్బంది ఉన్నారు.



## బైక్‌రైడర్ల స్పీడుకు కళ్లెం వేసి శబ్ద కాలుష్యంపై చర్యలు చేపట్టాలి



**కావలి, జులై 17 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ఇటీవల కాలంలో కొంతమంది యువకులు విపరీతమైన స్పీడుతో బైకులను నడుపుతున్నారని వారి స్పీడుకు అడ్డుకట్ట వేసి చర్యలు చేపట్టాలని నెల్లూరు జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానటరీ కమిటీ సభ్యులు,కావలి న్యాయవాది ఇస్కల సా యిప్రసాద్ తెలిపారు. సోమవారం కావలి డిఎస్పీ వెంకట రమణను డిఎస్పీ కార్యాలయంలో కలిసి వినతి పత్రం అంద జేశారు. అనంతరం మాట్లాడారు. బైక్‌రైడర్లు విపరీతమైన శబ్దాలతో ట్రంకురోడ్డు, ఇతర చిన్నచిన్న సందులలో మితి మీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రజల్ని భయ కంపితుల్ని చేస్తున్నారన్నారు. ట్రంకురోడ్డులోని రద్దీ ప్రదేశాల లో అక్రమ పార్కింగ్ చేసి పాదచారులకు, ట్రాఫిక్‌ఉ అంతరాయం కలిగిస్తున్నారన్నారు. అంతేకాకుండా ఇటీవ ల ఆటో డ్రైవర్లు ఎక్కువగా ప్రయాణికులను ఎక్కించుకొని స్పీకర్లు ఆన్‌చేసి వేగంగా ఆటోలను నడుపు తున్నారని తెలిపారు. పట్టణంలోని బస్టాండ్ల పరిసర ప్రాంతాల దగ్గర, సినిమా హాళ్ళ దగ్గర, విష్ణాలయం వీధి, కోర్టు సెంటర్ ప్రాంతాల్లో వాహనాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి మితిమీరిన వేగంతో శబ్ద కాలుష్యం చేస్తూ వెళ్తున్న వాహనాలపై చర్యలు చేపట్టాలన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు లేని ఆటోలపై చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## స్పందన అర్జీదారులకు భోజన ప్యాకెట్లు పంపిణీ అభినందనీయం




**కావలి, జులై 17 ప్రభాతవార్త** రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో స్పందన అర్జీదారులకు భోజనం, మజ్జిగ, మంచినీటి సీసాలు పంపిణీ చేయడం ఎంతైనా అభినందనీయమని వింజమూరు చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారిణి(సిడిపివో) పద్మజ తెలిపారు. సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో స్పందన అర్జీదారులకు ఆహార పొట్లాల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కోసం ఆర్డీవో కార్యాలయానికి వస్తున్న అర్జీదారులకు ఆకలి తీర్చడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. వచ్చే సోమవారం ఈ కార్యక్రమానికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. రెడ్‌క్రాస్ మహిళా విభాగం కన్వీనర్ యం.పార్వతీశంకర్ సహకారంతో మజ్జిగ, భోజన ప్యాకెట్లు, మంచినీటి సీసాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ పార్వతీశంకర్, పూనూరు మురళీధర్‌రెడ్డి, బి.ఎస్.ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరం పై పోలీసులు దాడి

**దుత్తలూరు (వరికుంటపాడు),జులై 17,ప్రభాతవార్త :** గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని తెడ్డుపాడు గ్రామ శివారు పొలాల్లో సోమ వారం జరిగింది. స్థానిక ఎస్ఐ ప్రభాకర్ తెలిపిన వివరాల మేరకు శివారు పొలాల్లో పేకాట ఆడుతుండగా అందిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేశామన్నారు. ఐదు మంది జూదరులతోపాటు రూ. 13450 నగదును స్వాధీనం చేసుకొన్నట్లు ఆయన తెలిపారు.

## సరుడు లాక్కెళ్ళాడంటూ ఫిర్యాదు

**చేజర్ల,జులై17ప్రభాతవార్త:** చేజర్ల మండలం వావిలేరులో పశువులు మేపుకుంటున్న ఓ మహిళమెడలోని బంగారు సరుడును దొంగలు లాక్కెళా ృరంటూ 100కు సమాచారం అందినట్లు పోలీసులు తెలిపారు. వావిలేరుకు చెందిన చల్లా రాజమ్మ పశువులను తోలుకెళుతుండగా మోటార్‌బైక్‌పై ఇద్దరు యువకులు మాస్క్ వేసుకొని ఉండి ఈ దారి ఎక్కడికి వెళుతుందని అడగడంతో ఆమె నావూరు వెళుతుందని సమాధానం చెప్పినట్లు తెలిసింది. ఇంతలో బైక్ వెనుకవైపు కూర్చొన్న వ్యక్తి బైక్ దిగి రాజమ్మ వెనుకవైపునుంచి లాగి మెడలోని చైను లాక్కొని బైక్‌పై పారిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంతలో తేరుకొనే సరికే దుండగులు పారిపోవడంతో 100కు ఫోన్ చేసినట్లు బాధితురాలు పేర్కొంది. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మరిడి నాయుడు పేర్కొన్నారు.

## క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ



**వరికుంటపాడు,జూలై 17,ప్రభాతవార్త :** నిక్షయ్ మిత్ర కార్యక్రమములో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ రోగులకు పౌష్టికాహారం ను వైద్యాధికారిణులు కరిష్మా ,అయేషా లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో టిబి సూపర్ వైజర్ బోగ్యం వెంకటేశ్వర్లు ,హెల్త్ సూపర్‌వైజర్ లు అక్బర్ ,వెంకటయ్య , హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు జులై 17 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెం టర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో సోమవారం స్వా మివారికి ఆలయ ప్రధాన అర్చ కులు విశ్వనాథం సుబ్బరామయ్య అభిషేక పూజలను సాంప్రదా య బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తలు ఏ. హనుమారెడ్డి, పాటూరు మోహన్, సుధాకర్, వంశీ, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి

**కావలి, జులై 17 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పెట్టుకొని నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి నేతలు పిలుపునిచ్చారు. కావలి టిడిపి కార్యాలయంలో కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలే పాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో సోమవారం కా వలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ ఇంటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా జరిగిన సమావేశంలో కావలి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు బొమ్మి సురేంద్ర, మాలేపాటి సుబ్బానాయుడు, ఆర్‌టిఎస్ పార్లమెంటు కోఆర్డి నేటర్ గొట్టిపాటి మనోరమ, నెల్లూరు పార్లమెంటు ఐటిడిపి అధ్యక్షులు షేక్ రసూల్, నియోజకవర్గ ఆర్ టిఎస్ కోఆర్డినేటర్ హరీష్‌లు శిక్షణ ఇచ్చి మా ట్లాడారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లకు హౌస్ మ్యా పింగ్, ఓటర్ వెరిఫికేషన్, టిడిపి యాప్‌పై అవ గాహన కల్పించారు.



## రోడ్ల విషయంలో మాటమార్చిన ముఖ్యమంత్రి

**కావలి రూరల్, జులై 17 ప్రభాతవార్త** గత సంవత్సరం జులై 15వ తేదికి రోడ్ల మీద గుంతలు కనిపించవని చెప్పిన ముఖ్యమంత్రి మాటమరిచి ఈ సంవత్సరం జులై 15 కూడా దాటినా ఆ ఊసే లేదని కావలి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు యం.వి.సిద్దు తెలిపారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 119వ రోజు కావలి రూరల్ మండలం సర్వాయపాళెం గ్రామంలో సోమవారం సిద్దు ఆధ్వర్యంలో పర్యటించారు. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడారు. కావలి నియోజకవర్గంలోని రోడ్లు అధ్వానంగా వున్నాయని జనసేన పార్టీ అనేక సార్లు నిరసనలు తెలిపినా స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి చలనం లేదన్నారు. కావలి నియోజకవర్గంలో అభివృద్ధి జరగకపోగా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు పెరిగిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సుభాని, పుల్లయ్య, మనోజ్, రియాజ్, మన్సూర్, హర్షద్, చందు, వెంకటకృష్ణ, సాయి, ప్రశాంత్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రెండు మోటారు బైకులు ఢీ : ముగ్గురు మృతి





**సంగం జులై 17 ప్రభాతవార్త** సంగం ముంబాయి జాతీయరహదారిపై రెండు మోటార్ బైకు ఢీకున్న సంఘటనలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు. ఈమేరకు సంఘటనా స్థలాన్ని ఎస్ఐ నాగార్జునరెడ్డి పరిశీలించారు.ఆదివారం రాత్రి సిద్దీపురం నుండి బుచ్చికి మోటర్‌బైకుపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు, బుచ్చినుండి ఎఎస్‌పేటకు వెళుతున్న ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన మోటార్ బైకులు అతివేగంగా ఢీకొనడంతో సిద్దీపురం కి చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సిద్దిపురం కి చెందిన పవన్‌కళ్యాణ్ వాలింటర్ మృతి చెందాడు,అలాగే తోకల మధు కూడా మృతి చెందాడు. మరో బైకులో ఎఎస్‌పేట మండల చెందులూరుపాడు గొరిగే లక్ష్మీనారాయణ మృతి చెందాడు. మరొకరికి గాయాలు కాగా నెల్లూరులోని వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. సంగం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## శ్రీకలువాయమ్మ ఆలయంలో విశేషంగా అమావాస్యపూజలు

**కలువాయి జులై 17 ప్రభాతవార్త** కలువాయి గ్రామ శక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ అమ్మవారి ఆలయం నందు సోమవారం అమావస్య సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలను దేవి మూల మంత్ర హోమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మహాగణపతి, నవగ్రహా, మృత్యుంజయ,గౌరిదేవి, మూలమంత్ర హోమాలను దేవస్థానం వారి ఆద్వర్యంలో ఉభయకర్తలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకం,అష్టోత్తర సహస్రనామ పూజాకార్యక్రమాలు నిర్వహించారు.మద్యహ్నా ఆలయం నందు భక్తులకు అన్న ప్రసాదవితరణ చేశారు. ప్రతి మాసం అమావస్యనాడు గ్రామం సుభిక్షం కొరకు గ్రామంలో సర్వరోగ సర్వదోష నివారణార్ధం ఈకార్యక్రమాలను గత రెండు సంవత్సరాల నుండి భక్తుల సహకరాంతో నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వాహకులు ,కమీటి సభ్యులు పూజారులు తెలిపారు. సోమవారం జరిగిన కార యక్ర మాలకు ఉభయకర్తలుగా అద్దెంకి నాగరాజు, నివేదిత, దంపతులు వారి కుటుంబసభ్యులు వ్యహారించారు. ఈకార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి ని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.



## బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలి

**నెల్లూరు జులై 17, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బూతు స్థాయిలో తెలుగుదేశం పార్టీని పటిష్ట పరచి రూరల్‌లో పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ పరిధిలోని 266 బూతు కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 21 నుండి వచ్చే నెల 20వరకు ఓటర్ల జాబితాలో మార్పు చేర్పులు జరుగుతాయని, బూత్ స్థాయి కన్వీనర్లు ఈ కార్యక్రమంలో క్రియాశీలక పాత్రను పోషించి సరైన ఓటర్ల జాబితా రూపకల్పనలో తమ వంతు భాగస్వాములుగా చేరాలన్నారు. 18 ఏళ్ళు నిండిన నూతన ఓటర్లను, ఓటర్ల జాబితాలో చేర్పించాలని సూచించారు. రూరల్‌లో టీడీపీ అత్యంత బలోపేతంగా ఉందని ఎప్పుడు ఏ అవసరం వచ్చినా రూరల్ ఎమ్మెల్యే కార్యాలయం కార్యకర్తలకు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యకర్తల నుండి తమకు ఎలాంటి సహకారం అందుతుందో అంతకంటే రెట్టింపు స్థాయిలో తమ నుంచి సహకారం అందిస్తామన్నారు. కష్టపడే కార్యకర్తకి ఎప్పుడూ గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 95వ వ్యవసాయ పరిశోధన మండలి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**ఇందుకూరుపేట, జూలై 17, ప్రభాతవార్త** ఇందుకూరుపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామంలోని వివిధ పంటలను పరిశీలించడం జరిగింది. భారతీయ వ్యవ సాయ పరిశోధన మండలి 95వ వ్యవస్థాపక సాంకేతిక దినోత్సవం సందర్భంగా కేవీకే సమన్వయ కర్త డాక్టర్ జీఎల్ శివజ్యోతి ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామంలో కొన్ని రకాల తెగుళ్ల మందులను, జీవ నియంత్రణ నాశన కారులను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూవరిలో ప్రస్తుతం మొవ్వు పిప్పి పురుగు గమ ణించడం జరిగిందని, దీని నిర్మూలనకు ఒక ఎకరాకు 300 గ్రాములు లేదా క్లోరిఫైరిఫాస్ 500 మి.లీ మందును 200 లీటర్ల నీటిలో కలు పుకొని పిచికారి చేయాలనిసూచించారు. పాముపొడ తెగు లు మొదటి దశలో ఉందని, దీని నివారణకు హెక్సా కొనజోల్ 400 మి.లీ లేదా వా లిడ మైసిన్ 400 మి.లీ ఒక ఎకరానికి పిచికారి చేసు కోవాలని సూచించారు.కేవీకే సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయ్ కు మార్‌నాయక్ మాట్లాడుతూ అరటిలో పనామ ఎండుతెగులు ఆశించడం జరిగిందని, దీనినివారణకు శాస్త్రవేత్త సూచనలు పాటించాలని తెలి పారు. ఫోగ్రాం అసిస్టెంట్ అనూష పండ్ల తోటలలో భూసార పరీక్షకు మట్టి నమూన సేకరణ మీద రైతులకు అవగాహన కల్పించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు పది బస్తాల బియ్యం వితరణ



బిట్రగుంట, జులై 17 ప్రభాతవార్త బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సోమవారం కాండ్ర సతీష్‌నాయుడు యువనేస్తం ఆధ్వర్యంలో 250 కేజిల బియ్యాన్ని మధ్యాహ్న భోజన పథకం కొనసాగించేందుకు యువనేస్తం సభ్యులు సతీష్‌నాయుడు తరపున కళాశాల సిబ్బందికి వితరణగా అందజేశారు. ఇటీవల ప్రభుత్వ జూనియర్ కళాశాలని కాండ్ర సతీష్‌నాయుడు సందర్శించినప్పుడు గత విద్యా సంవత్సరంలాగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని కొనసాగించేందుకు బియ్యం అందించాలని కోరగా ఆయన స్పందించి 250 కేజిల బియ్యాన్ని అందజేశారు. కళాశాలకు వచ్చే పేద విద్యార్థులకు విద్యా సంవత్సరం పూర్తయ్యేంత వరకు ఈ సహాయం అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి, పీట్ల ప్రత్యూష్ తదితరులు పాల్గొన్నారు.

## వాలింటర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



సంగం జులై 17 ప్రభాతవార్త సంగం మండలంలో దువ్వూరు సమీపంలో ఆదివారం అర్ధరాత్రి మోటార్‌బైకులు ఢీకున్న సంఘటనలో మృతి చెందిన వాలింటర్ పవన్‌కుమార్ మృతదేహాన్ని సందర్శించి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరపున రావల్సిన సహాయం తప్పక అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు కంతాబత్తిన రఘునాదరెడ్డి, చంద్రరెడ్డి తదితరులున్నారు.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణమాదిగను సత్కరించిన దర్శిగుంట



కావలి రూరల్, జులై 17 ప్రభాతవార్త హైదరాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభను జయప్రదం చేసేందుకు కావలి ముసునూరులో జరిగిన సన్నాహక సభకు విచ్చేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్), మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎంఎస్‌పి) వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణమాదిగను డిపియం ట్రేడర్ అధినేత, కావలి ఫ్రూట్ అసోసియేషన్ అధ్యక్షులు దర్శిగుంట మహేంద్ర సాదారంగా తన నివాసానికి ఆహ్వానించారు. ఆయనను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం దర్శిగుంట మహేంద్రను మందాకృష్ణమాదిగ ఆప్యాయంగా పలకరించి ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం



అనంతసాగరం, జులై17ప్రభాతవార్త: మండల కేంద్రమైన అనంతసాగరంలో వాలంటీర్లు , వైసిపి నాయకులు పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సోమవారం మండల సచివాలయాల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ వాలంటీర్లు, వైసిపి నాయకులు పవన్‌కళ్యాణ్ చేసిన అనుచిత వాఖ్యలపై నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్యాకేజీ స్టార్ డౌన్‌డౌన్ అంటూ నిరసన నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మండల సచివాలయాల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణలు చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటీర్ వ్యవస్థ ద్వారా అవసరమైన అన్ని సేవలు ప్రజల ఇంటి ముందుకే చేరుతున్నాయని దేశమంతా వారి సేవలను కొనియాడుతుంటే పవన్‌కుమాత్రం వారి సేవలు కనిపించడం లేదన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర క్రీడా అభివృద్ధిడైరెక్టర్ కాలువ నర్శింహులు, ఎంపిపి పెయ్యల సంపూర్ణ, సర్పంచ్ శోభ తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ ముఠా.. దొంగల ముఠా



కోవూరు జూలై 17 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసేలా చర్యలు తీసుకుంటున్న ప్రసన్నకుమార్‌రెడ్డిని షుగర్ ఫ్యాక్టరీలో స్క్రాబ్ దొంగతనానికి వచ్చిన కొన్ని పిల్ల కాకులు విమర్శించడం మంచిది కాదని కోవూరు వైసీపీ నాయకులు విమర్శించారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కోవూరు షుగర్ ఫ్యాక్టరీని తిరిగి తెప్పించాలనే ఉద్దేశంతో కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇచ్చారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న యంత్ర పరికరాలు ఉపయోగంలో లేకపోవడంతో తిరిగి ఫ్యాక్టరీని పునరుద్ధరించేందుకు వీలు పడని పరిస్థితి. ఇప్పటికే రైతులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా క్రమం తప్పకుండా వైసీపీ ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. కోవూరు నియోజకవర్గం జిల్లాలోనే అభివృద్ధి పథంలో పయనిస్తుంటే అందుకు నల్లపరెడ్ల చొరవ ఎంతో ఉందన్నారు. షుగర్ ఫ్యాక్టరీకి స్క్రాబ్ కోసం వచ్చిన ఈ పిల్ల జనసేన నాయకులు మా ఎమ్మెల్యే దిష్టి బొమ్మను దగ్ధం చేయడం తమనెంతో దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. ఇప్పటికైనా వారు మా ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముందు మీ పార్టీలోని లొకలొకలను పూడ్చుకోండి .. అంతేకానీ ఉనికి కోసం మా ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మీ పార్టీ అధినేత పోటీ చేసి రెండు స్థానాలను గత ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించారని, అటువంటి మీరా మా నాయకులను విమర్శించేది అని హెచ్చరించారు. ఇకనైనా మీరు అవాకులు, చవాకులు పేలడం మానుకోకపోతే కోవూరు ప్రజలే మీకు తగిన శాస్తి చేస్తారన్నారు. షుగర్ ఫ్యాక్టరీలో స్క్రాబ్ కోసం వచ్చిన ఈ దొంగల ముఠా ఏమీ చేయలేక అప్పటికప్పుడు ప్రసన్నకుమార్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసి తాము వచ్చిన పనిని కప్పి పుచ్చుకున్నారన్నారు. ఈ సారి మా ఎమ్మెల్యేను విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామన్నారు. కోవూరు నియోజకవర్గ యువనాయకులు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం. చిరంజీవి, బీసీ సెల్ అధ్యక్షులు కె. మల్లికార్జున, బెల్లంకొండ విజయ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు రాజగోపాల్, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, వైసీపీ నేతలు వెంకటరమణారెడ్డి, వెంకటేశ్వర్లు, గంగవరం ఉపసర్పంచ్ మోషా, మల్లవరపు చిరంజీవి, ఉన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ

మర్రిపాడు, జులై17ప్రభాతవార్త: మండలంలోని సింగనపల్లి మెయిన్ ప్రనాధమిక పాఠశాల, ఏపిలగుంట మెయిన్ ప్రాథమిక పాఠశాలలు, టిఎన్‌పేట ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు కీ.శే.పసుపులేటి వెంకటమ్మ సేవా సంస్థ కమ్మవారిపల్లి, పోరుమామిళ్ళ మండలం, కడపజిల్లా, హైదరాబాద్‌కు చెందిన వసుధ ఫౌండేషన్‌ల సహకారంతో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏపిలగుంట మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు మాట్లాడుతూ కడపజిల్లాకు చెందిన ఉపాధ్యాయులు గడ్డం వెంకటరమణ, శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు శేషయ్యల సహకారంతో తమ పాఠశాలకు ప్రతి సంవత్సరం నోట్ పుస్తకాలు అందిస్తున్నారని వారికి ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామసుబ్బయ్య, వెంకటసుబ్బయ్య, పాఠశాలల కమిటీ చైర్మెన్లు ఈటే మాధవి, మౌనిక, వైస్‌చైర్మెన్ సుధాకర్‌రెడ్డి, సహోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, వీరభద్రకుమారి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం

బిట్రగుంట, జులై 17 ప్రభాతవార్త బోగోలు ఎంపిడివో కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హేమంత్‌కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వినతి పత్రాలు స్వీకరించారు.

## కోవూరు షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి



కోవూరు జూలై 17 ప్రభాతవార్త : గతంలో జాతీయ స్థాయిలో అవార్డు పొందిన కోవూరు షుగర్ ఫ్యాక్టరీని తిరిగి పునరుద్ధరించాలని నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ ఎం. రమేష్ తెలిపారు. ఈ మేరకు కోవూరులోని షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో సోమవారం ఆయన మాట్లాడుతూ 126 ఎకరాలు విస్తీర్ణం కలిగిన కోవూరు షుగర్ ఫ్యాక్టరీని అమ్మివేస్తారని ప్రచారం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఫ్యాక్టరీలోని కార్మికులకు 24 కోట్ల రూపాయల మేర వేతనాలు చెల్లించాల్సి ఉంది. రాష్ట్రంలో 29 చక్కెర కర్మాగారాలు ఉంటే అందులో 24 కర్మాగారాలు మూత పడ్డాయన్నారు. చెరుకు ఫ్యాక్టరీలు ఎందు నష్టాల బాటలు పడుతున్నాయో ప్రభుత్వం అధ్యయనం చేయాల్సి ఉందన్నారు. గతంలో కోవూరు షుగర్ ఫ్యాక్టరీని ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ హామీ మేరకు కోవూరు షుగర్ ఫ్యాక్టరీ బకాయిలను రద్దు చేసి ఫ్యాక్టరీని పునరుద్ధరించాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండల బీజేపీ అధ్యక్షుడు రఘురామయ్య, నాయకులు సునీల్‌రెడ్డి, రత్నం నాయుడు, నారాయణ, సుధాకర్, తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా చొరవ



కోవూరు జూలై 17 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన లబ్దిదారులకు అందించేలా వలంటీర్లు , గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామ సచివాలయంలో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి వలంటీర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగులు 11 రకాల ధృవీకరణ పత్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. వలంటీర్ వారి వారి పరిధిలోని 50 కుటుంబాలకు వెళ్లి ఇంకా ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు రాని వారిని గుర్తించి వారందరికీ అందించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

## ఉప్పాలకి చిత్రపటానికి నివాళులర్పించిన అన్నం



నెల్లూరు జూలై 17, ప్రభాతవార్త-వైద్యం నెల్లూరు జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షుడు అన్నం దయాకర్‌గౌడ్ ఇటీవల మరణించిన ఉప్పాల అమర్నాధ్‌గౌడ్ చిత్రపటానికి సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నం దయాకర్‌గౌడ్ మాట్లాడుతూ ఒక బీసీ కులానికి చెందిన 15 ఏళ్ళ చిన్నపిల్లాడని కూడా చూడకుండా అతి దారుణంగా హత్య చేసిన వైసీపీ నేతలపై ఎలాంటి చర్యలు ఈ ప్రభుత్వం చేపట్టకపోవడం సిగ్గుచేటన్నారు. వైసీపీ పార్టీ, జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళ ఒక సామాజిక వర్గం అనేది లేకుండా అన్ని సామాజికవర్గాల ప్రజలై దాడులు విపరీతంగా జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. జగన్ ఒక అగ్రవర్ణ కులానికి తొత్తుగా నిలవడం బాధాకరమన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం బీసీలకు అందాల్సిన సంక్షేమ పథకాలను సైతం పక్కదారి పట్టిస్తూ, వారిని మోసం చేస్తూ, జగన్ బీసీల ద్రోహిగా తయారైయ్యాడన్నారు. ఈ నివాళిలో పలువురు గౌడ నాయకులు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులు కొనే పరిస్థితులు లేవు



నెల్లూరు జూలై 17, ప్రభాతవార్త-వైద్యం రాష్ట్ర ప్రజలు నిత్యావసర సరుకులు కొని, తినే పరిస్థితులు జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పూర్తిగా కరువైపొయ్యాయని తెలుగుదేశం పార్టీ 26వ డివిజను ఇన్‌చార్జ్ గాలాజు శివాచారి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో పెరిగిన నిత్యావసర ధరలను నిరసిస్తూ నెత్తిన గ్యాస్ సిలిండర్ పెట్టుకుని వొంటికి కూరగాయలు ధరించి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివాచారి మాట్లాడుతూ దేశానికి వెన్నుముకగా రైతును వర్ణిస్తారన్నారు. అలాంటి రైతులకు న్యాయం చెయ్యలేని దుస్థితిలో ఈ వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అన్న మాటతో అధికారం లోకి వచ్చిన జగన్ ప్రజలు బాధలు పడుతున్నా పట్టించుకోవడంలేదన్నారు. ప్రజలు బాగుండాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి బాధ్యతగా టీడీపీకి ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మిర్చి రవి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు రావూరుకు ఎమ్మెల్యే ప్రసన్న రాక

ఇందుకూరుపేట, జూలై 17, ప్రభాతవార్త మండలంలోని రావూరు గ్రామంలో నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం ప్రచారంలో బుధవారం కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొననున్నట్లు మండల వైసీపీ కన్వీనర్ మావులూరు శ్రీనివాసులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## జగనన్నకు చెబుదాం ద్వారా సమస్యలు పరిష్కారం



సైదాపురం జులై 17 ప్రభాతవార్త రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరం చేయడం జరుగుతుందని తహసిల్దారు ఎన్.శ్రీనివాసులు, ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖాధికారిణి హైమావతి తెలిపారు. ప్రతి సోమవారం తహసిల్దారు కార్యాలయంలో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై వివిధ సమస్యలపై ప్రజల వద్ద నుండి పలు అర్జీలను సోమవారం స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు ఇచ్చిన వివిధ అర్జీలను త్వరితగతిని పరిష్కారం చేయడం జరుగుతుందని వారు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల జన్మదిన వేడుకలు



సైదాపురం జులై 17 ప్రభాతవార్త మండలకేంద్రమైన సైదాపురంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీనియర్ టిడిపి నాయకులు పెమ్మసాని దిలీప్‌చౌదరి ఆద్వర్యంలో వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ జన్మదిన వేడుకలు పార్టీనాయకులు కార్యకర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేకును కట్ చేసి స్దానిక ప్రాదమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపీణి చేశారు. అనంతరం దిలీప్ చౌదరి మాట్లాడుతు మాజీ ఎమ్మెల్యే కురుగుండ్ల రామకృష్ణ వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికలలో ప్రజలు ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకొని నియోజకవర్గాని న్ మరింత అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తిరుపతిపార్లమెంట్ రైతు ఉపాధ్యాక్షులు సుబ్రమణ్యం రాజు, పార్టీ సీనియర్ నాయకులు రమణయ్యనాయుడు, వెంకటేశ్వర్లురెడ్డి, కె.పిరాజు, దశయ్యనాయుడు, రాజశేఖర్ రాజు, సురేంద్ర, రమేష్‌బాబు, శ్రీనివాసు లునా యుడు, దయా కర్‌రెడ్డి, శ్రీని వాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ బైకు అదుపుతప్పి యువకుడు మృతి



సైదాపురం జులై 17 ప్రభాతవార్త మండలంలోని ఊటుకూరు-గిద్దలూరు రోడ్డు సమీపంలో ఆదివారం రాత్రి మోటార్‌బైకు అదుపుతప్పి మృతి చెందిన సంఘటన నెలకొంది. పోలీసుల వివరాల మేరకు తురిమెర్ల గ్రామం అరుంధతీయవాడకు చెందిన బి .సుబ్రమణ్యం రెండో కుమారుడైన దర్గా (30) అనే యువకుడు ఊటుకూరు గ్రామం నుండి ఆదివారం రాత్రి తన స్వగ్రామమైన తురిమెర్లకు వెలుతుండగా మార్గమద్యంలో మోటార్‌బైకు అదుపుతప్పి బోల్తాపడడంతో మృతి చెందాడు. మృతుడు ఒ హెర్‌బస్సులో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. సంఘటనా స్దలాన్ని సైదాపురం చల్లా వాసు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బరి తెగించిన గ్రావెల్ మాఫియా తవ్వకాలను అరికట్టి చర్యలు చేపట్టాలి



కావలి, జులై 17 ప్రభాతవార్త బరితెగించిన గ్రావెల్ మాఫియా అక్రమ తవ్వకాలకు అడ్డుకట్టవేసి కఠినంగా శిక్షించాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కావలి ముసునూరు ఇందిరమ్మ కాలనీ వద్ద అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేసిన ప్రాంతాన్ని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు పరిశీలించారు. ఎంతో లోతులో గ్రావెల్ తవ్వి అక్రమంగా తరలించిన వైనాన్ని చూపించారు. ఈ సందర్భంగా ఈ వేదిక నాయకులు కరవది భాస్కర్(సిపిఐయంయల్), సభ్యులు పసుపులేటి పెంచలయ్య(సిపియం), వేదిక నేత దేవకుమార్ మాదిగ(టిడిపి), పొబ్బా సాయివిఠల్ (జనసేన), గడే నాగార్జున, అబ్దుల్ హఫీజ్‌లు మాట్లాడారు. కావలి ముసునూరు ఇందిరమ్మ కాలనీ వద్ద అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. జగనన్న లేఅవుట్ కోసం చదును చేస్తున్నామన్న పేరుతో అక్రమంగా గ్రావెల్ మాఫియా గ్రావెల్‌ని తరలిస్తుందన్నారు. ఈ అక్రమ గ్రావెల్ తవ్వకాల వల్ల ప్రజలు నివసిస్తున్న ఇళ్లు కూడా ప్రమాదాల బారినపడుతున్నాయన్నారు. గ్రావెల్ మాఫియా అక్రమమార్కులు బరితెగించారన్నారు. ప్రజల నివాసాలను కూడా వదలడం లేదన్నారు. ప్రజలు అభ్యంతరాలు చెబుతున్నా ఖాతరు చేయకుండా గ్రావెల్ మాఫియా విచ్చలవిడిగా గ్రావెల్‌ను తవ్వుతున్నారన్నారు. ప్రభుత్వ ఖజానాకు వేలాది కోట్ల రూపాయలు గండికొడ్తున్న గ్రావెల్ అక్రమార్కులపై చర్యలు ఏవి అని వారు ప్రశ్నించారు. కావలి ఎమ్మెల్యే గ్రావెల్ మాఫియాకు అండగా వున్నారని ఆరోపించారు. బృందాలుగా తయారు చేసి నియోజకవర్గంలో గ్రావెల్‌ని లూటీ చేస్తున్నారన్నారు. గ్రావెల్ గద్దలకు అధికార యంత్రాంగం పూర్తి మద్దతుగా వుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు గ్రావెల్ మాఫియా అండగా వుండడం కంచె చేను మేసినట్లుగా వుందని ఎద్దేవ చేశారు. ఈ నాలుగేళ్లలో గ్రావెల్ మాఫియాపై ఏమి చర్యలు చేపట్టారో తెలియజేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. గ్రావెల్ దొంగలను శిక్షించమని రెవెన్యూ అధికారులను కోరితే తమపై తప్పుడు కేసులు బనాయించారని విమర్శించారు. పర్యావరణాన్ని దెబ్బతీస్తున్న గ్రావెల్ మాఫియాపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారును ప్రశ్నించారు. గ్రావెల్ మాఫియాను అడ్డుకునేందుకు ప్రజలు ఆందోళన చేయాలని వారు కోరారు.

## గ్రంధి లక్ష్మికుమారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



కావలి, జులై 17 ప్రభాతవార్త కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, టిడిపి పట్టణ అధ్యక్షులు గ్రంధి యానాదిశెట్టి సతీమణి లక్ష్మికుమారి చిత్రపటానికి పూలమాల వేసి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. గ్రంధి సతీమణి లక్ష్మికుమారి ఇటీవల మృతి చెందడం తెలిసిందే. దీంతో సోమవారం వైసిపి నేతలతో ఎమ్మెల్యే గ్రంధి నివాసానికి వెళ్లారు. గ్రంధి లక్ష్మికుమారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆమె మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంధి యానాదిశెట్టి, ఆయన కుమార్తె, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్యలను పరామర్శించారు. ధైర్యంగా వుండాలని గ్రంధికి ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి సోదరులు, కనపర్తి రాజశేఖర్, కాటా శ్రీనివాసులురెడ్డి, పుల్లా శ్రీనివాసులురెడ్డి, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కార్యక్రమం అద్భుతమైన కార్యక్రమం

### - ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి



**బుచ్చి జులై 17 ప్రభాతవార్త** భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టలేదని ప్రతి ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్ళి వారికి వస్తున్న సంక్షేమపథకాలు వివరించి వారి అవసరాలు తెలుసుకొని పరిష్కరించే దిశ గా గడగడపకు కార్యక్రమం ద్వారా చేస్తున్నఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,14,15 వార్డుల కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్‌యాదవ్,కంతా అనంతమ్మ నేతృత్వంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎమ్మెల్యేలు ఒక చోట మీటింగ్ పెట్టి అర్జీలు తీసుకొని వెళ్లే వారిని కాని ఇప్పుడు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని అదే జగన మోహన్‌రెడ్డి అంటే అని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. గడపగడప కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సుదీర్‌బాబు, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళీ,వైస్ చైర్‌పర్సన్ కోటంరెడ్డి లలితారెడ్డి,టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి,మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్‌లు షేక్ షకిలా బేగం,మోర్ల జయంతి,కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ ,వైసిపి మహిళా నాయకురాలు బట్టా ప్రవల్లిక,జొన్నవాడ దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబర్ గుంటూరు కామేశ్వరమ్మ, డాక్టర్ అల్లాబక్షు ,పఠాన్ మహబూభాషా,పలువురు వైసిపినాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 43 సంవత్సరాల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు




**కావలి రూరల్, జులై 17 ప్రభాతవార్త** ఉన్నత చదువులతో వివిధ రంగాల్లో స్థిరపడి ఎక్కడెక్కడో తమతమ కుటుంబాలతో జీవిస్తూ 43 సంవత్సరాల తర్వాత శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బిట్రగుంట రైల్వే మిక్స్‌డ్ తెలుగు మీడియం హైస్కూలుకు చెందిన 1980-81 సంవత్సరానికి చెందిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశం కావలి లేక్‌వ్యూ అతిథి గృహంలో నిర్వహించారు. ఈ పూర్వ విద్యార్థుల కలయికతో అప్పటి ఉపాధ్యాయులు భాస్కరరావు, రామచంద్రరావు, చౌడప్పలను దుశ్శాలువాలతో,పూలమాలతో ఘనంగా సత్కరించి వారికి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడారు. వృత్తి రీత్యా శ్రీకాకుళం, విజయవాడ, కాకినాడ, హైదరాబాద్ తదితర ప్రాంతాలలో వుంటూ 43 సంవత్సరాల తర్వాత అప్పటి ఉపాధ్యాయులను, విద్యార్థులను ఒక్కసారిగా కలవడం సంతోషంగా వుందన్నారు. అప్పటి మదురస్మృతులను ఒకరికొకరు పంచుకోవడం జరిగిందన్నారు. అప్పటి నుండి వారి జీవన ప్రమాణం ఏ విధంగా సాగిందో తెలుసుకున్నామన్నారు. ఇన్ని సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో మా ఆనందానికి అవధులు లేకుండాపోయాయని తెలిపారు.

## బెల్ట్‌షాపులను కట్టడి చేసి నిజాయితీని నిరూపించుకోవాలి

**కావలి, జులై 17 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో ఏరులై పారుతున్న అక్రమ మద్యం సరఫరాను, బెల్ట్‌షాపుల నిర్వహణను కట్టడి చేసి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన నిజాయితీని, చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు సవాల్ విసిరారు. సోమవారం టిడిపి నేతలతో కావలి సెబ్ కార్యాలయానికి వెళ్లారు. సెబ్ సిఐ శ్రీనివాసరావును కలిసి వినతి పత్రం అందజేశారు. కావలి నియోజకవర్గంలోని మండలాలలో బహిరంగ వేలం పాటలు పెడుతూ బెల్ట్‌షాపులను నిర్వహిస్తున్నారని అరికట్టకపోతే కావలి ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని మాలేపాటి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఏఏ మండలాలలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తూ నాసిరకం మద్యం తాగిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పుతెస్తున్న వివరాల్ని మాలేపాటి ఆయనకు తెలిపారు. అనంతరం సెబ్ కార్యాలయం బయట మీడియాతో మాలేపాటి మాట్లాడారు. ప్రజల ప్రాణాలకు ముప్పుతెస్తున్న నకిలీ, నాసిరకం మద్యాన్ని కావలి ఎమ్మెల్యే అరికట్టడంలో ఘోరంగా వైఫల్యం చెందారని దుయ్యబట్టారు. నారా లోకేష్, చంద్రబాబుల్ని విమర్శించడం ఆయన స్థాయి కాదన్నారు. నారా చంద్రబాబునాయుడు ఇంటి చుట్టూ ప్రదక్షణలు చేసిన వ్యక్తి రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. మగాడివైతే ఈ విషయంలో నిజాలు వెల్లడించాలని మాలేపాటి సవాల్ విసిరారు. బెల్ట్‌షాపులను అరికట్టడంలో ఈ ఎమ్మెల్యే, ఈ సియంలు సిగ్గుశరం లేదన్నారు. ఒక్క అవకాశమంటూ రాష్ట్రాన్ని రావణకాష్టం చేశారని మాలేపాటి విరుచుకుపడ్డారు. అధికార పార్టీ గ్రామస్థాయి కార్యకర్తల నుండి నియోజకవర్గ స్థాయి నాయకుల వరకు ప్రతి గ్రామంలో బెల్ట్‌షాపులు పెట్టేందుకు వేలం పాట నిర్వహించి అక్రమ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారన్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు కనీసం దాడులు చేసిన పాపానపోలేదన్నారు. ప్రభుత్వమే ఎక్సైజ్ శాఖ ద్వారా మద్యం అమ్ముతున్నప్పుడు ఒక్కొక్కరికి ఒక్క సీసా ఇస్తున్నప్పుడు బెల్ట్‌షాపులకు కేసుల కేసులు మద్యం బాటిళ్లు ఎక్కడ నుండి వెళ్తున్నాయని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఆదాయం కోసం ఎక్సైజ్ శాఖే ఈ బెల్ట్‌షాపుల ఏర్పాటుకు తోడ్పాటు అందిస్తున్నట్లుగా వుందని ఆయన విమర్శించారు. అధికార పార్టీకి చెందిన కొంతమంది నేతలు కార్లలో మద్యం బాటిళ్లను తీసుకెళ్లి బెల్ట్‌షాపులకు సరఫరా చేస్తున్నారని మాలేపాటి తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్, సెబ్ శాఖలు స్పందించి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని బెల్ట్‌షాపుల ద్వారా అక్రమ నాసిరకం మద్యం సరఫరాను అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట పట్టణ, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందుపూరులో గడపగడపకు మన ప్రభుత్వం



**అల్లూరు, జులై 17 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని ఇందు పూరు పంచాయతీ భవానీకాలనీలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసు న్న సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అం దజేసి పథకాలు అందుతున్న తీరు ను ప్రజలు అడిగి తెలుసుకు న్నా రు. ఈ సందర్భంగా ప్రతాప్‌కుమార్‌రెడ్డి మా ట్లాడుతూ జగనన్న ప్రభుత్వం నవరత్న పథకాలలో ఇచ్చిన హామీలను 98 శాతం పూర్తి చేసిందన్నారు. ఇం తపెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అందజేస్తున్న దేశంలో జగన్ ప్రభుత్వమేనన్నారు. మాటతప్పని జగ న్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికలలో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, ఇందుపూరు సర్పంచ్ రెహనాబేగం, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, కోడూరు సాధక్‌రెడ్డి, మధురెడ్డి, ఉస్మాన్ షరీఫ్, మునిరాజా, బత్తుల భక్తవత్సలరెడ్డి, నిమ్మల భాస్కర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడి

**కొండాపురం, జులై 17 ప్రభాతవార్త** పేకాట స్థావరంపై కొండాపురం పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. ఎస్ఐ షేక్ ఖాజావలి వివరాల మేరకు మండలంలోని రేణమాలలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో సిబ్బందితో దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో ముగ్గురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1310 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరిని మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మహేంద్రను పరామర్శించిన మాజీ మంత్రి సోమిరెడ్డి



**తోటపల్లిగూడూరు, జూలై 17,ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలం చింతోపు గ్రామ దళితవాడకు చెందిన మహేంద్రపై ఆదివారం రాత్రి స్థానిక వైకాపా నేత సర్పంచ్ మల్లిఖార్జున కుమారుడు కారుతో ఢీకొట్టి తీవ్రంగా గాయపరచడంతో నెల్లూరు నారాయణ వైద్యశాలలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సోమవారం నారాయణ వైద్యశాలలో మహేంద్రను కుటుంబ సభ్యులను పరామర్శించి దాడికి గల కారణాలను తెలుసుకున్నారు. హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి సంఘటనలు ఉపేక్షించేది లేదని అన్నారు. పరామర్శించిన వారిలో చింతోపు మాజీ నీటి సంఘం అధ్యక్షులు స్థానిక టీడీపీ నేత మాగుంట రమణారెడ్డి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రకి అనూహ్య స్పందన



**కందుకూరు, జూలై17,ప్రభాతవార్త** నెల్లూరు,ప్రకాశం జి ల్లాల్లో యువగళం పేరిట టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర జరుగుతుందని ప్రముఖ పారిశ్రామిక వేత్త కోటపాటి జనార్ధన్ రావు తెలిపారు. ఈ పాదయాత్రకి ప్రజల నుంచి అశేష స్పందన లభించి న ట్లు ఆయన వివరిం చారు. కందుకూరు నియోజక వర్గం లో ఆదివారం సాయంత్రం జరిగిన పాదయాత్రలో ఆ యన లోకేష్‌తో కలిసి నడిచారు. అనంతరం సోమవారం ప్రకాశం జిల్లా కొండేపి నియోజకవర్గంలో జరుగుతున్న పాదయాత్రలో కూడా ఆయన హాజరైయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం పార్టీ గెలిచే పవనాలు వీస్తున్నాయని చెప్పారు .నా రా లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని,రోడ్లమీద జనాలు వీచేసి ఆయనకు స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. అన్ని జిల్లాలో పాదయాత్ర విజయవంతం అయినట్లు జనార్ధన్‌రావు పేర్కొన్నారు.

## మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం




**కందుకూరు,జూలై17,ప్రభాతవార్త** యువత మాదక ద్రవ్యాలకు అలవాటుపడి వారి భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని డిఎస్పీ రామచంద్ర పేర్కొన్నారు. స్థానిక ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో పోలీస్ శాఖ,విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్ధాలపై బయాలజీ ఉపాధ్యక్షులు అవగాహన కార్యక్రమం,ఎంఈఓ-2 కె.సుబ్బారెడ్డి అధ్యక్షతనసోమవారం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో వచ్చిన మార్పుల వలన యువత మాదకద్రవ్యాల మత్తుకు బానిసలై తమ బంగారు భవిష్యత్తునునాశనం చేసుకుంటున్నారన్నారు. మాదక ద్రవ్యాలు తొలుత సరదాగా ఉంటాయని,మెల్లగా వాటికి బానిసలైపోతామన్నారు. మత్తులో ఏం చేస్తున్నారో కూడఆ తెలియని స్థితిలోకి వెళ్లిపోతారన్నారు. మాదక ద్రవ్యాలను వాడినా,విక్రయించినా,రవాణా చేసినా,కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఒకప్పటి ఉమ్మటి కుటుంబ వ్యవస్థలో పిల్లలపైప్రత్యేక శ్రద్ధ ఉండేదని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం తల్లిదండ్రులు కుటుంబ పోషణ నిమిత్తం పనుల్లో బిజీగా ఉంటూ పిల్లల నడవడికపై దృష్టి సారించలేకపో తు న్నారన్నారు. గంజాయి,ఇతర మత్తు పదార్ధాలు విక్రయిస్తున్నా,రవాణా చేస్తున్న సంబంధిత పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలో గోప్యంగా ఉంచుతామన్నారు. సమాజంలో మార్పులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఉపవిద్యాశాఖాధికారి ఎ.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రమశిక్షణపై అవగాహన కల్పించి చెడు వ్యసనాలు బారిన పడకుండా చూడాలన్నారు. యువత గంజాయి,మత్తు పదార్ధాలకు అలవాడు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోకుండా పాఠశాలలో తల్లిదండ్రులు,పిల్లలతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలనిసూచించారు. అనంతరం ఎస్సై హనీఫ్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటుపడిన వారి మెదడు మొద్దుబారి,తాము ఏమి చేస్తున్నారో అనే విచక్షణ కోల్పోయి,తల్లిదండ్రులను ఎదిరిస్తూ,ప్రేమ పేరుతో బాలికలను వేదిస్తూ,పోక్సో నేరస్థులుగా మారిపోతున్నారని వివరించారు. కార్యక్రమం అనంతరం డిఎస్పీ రామచంద్రను శాలువాతో సత్కరించారు.

## తప్పులు లేని ఓటర్ల జాబితా లక్ష్యంగా పనిచేయండి

**నెల్లూరు జూలై 17, ప్రభాతవార్త-వైద్యం** నూటికి నూరు శాతం తప్పులు లేని ఓటర్ల జాబితాకు ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ పకడ్బందీ, సమర్ధవంతంగా పనిచేయాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ అబ్దుల్‌అజీజ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 21 నుండి నెలరోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఓటర్‌ల జాబితా సమగ్ర విచారణ కార్యక్రమం జరగనుందని, ఆ అంశంపై ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నియోజకవర్గాల టీడీపీ బూత్ లెవెల్ ఏజెంట్‌లు, బిఎల్‌ఒలతో కలిసి ఇంటింటి సర్వే పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ క్రమంలో ఏమైనా విజ్ఞప్తులు ఉంటే అప్పటికప్పుడు వాటిని నమోదు చేసుకుని పరిశీలించి పరిష్కారం అయ్యేలా చూడాలని సూచించారు. ఒకే ఇంట్లో పదిమంది ఓటర్ల కంటే ఎక్కువమంది ఉంటే వాటిని పక్కాగా పరిశీలన చేయాలని తెలిపారు. ఫామ్ 6, 7, 8లను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఫామ్ 6బిలో ఓటర్ కార్డుకు ఆధార్ లింక్ చేయాలని, జిల్లాలో కొంత శాతం మేర పూర్తి చేశారని, మిగిలినవి కూడా ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 18-19 ఏళ్ళు ఉన్న యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి తగు విధంగా అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గాల వారీగా జిల్లాలో అర్హులైన ఓటర్లు వందశాతం నమోదు కావాలని, అందుకు మండలాల్లో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వహించాలని సూచించారు.

## క్రికెట్ రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిన కొత్తసత్రం విద్యార్థులు



**కావలి రూరల్, జులై 17 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం కొత్తసత్రం జెడ్పీ హైస్కూలు 10వ తరగతి విద్యార్థులు పి.కుమార్, కె.మధుసూదన్, వై.నవీ న్‌లు వైఎస్ఆర్ కడప జిల్లా ఒంటిమిట్టలో జరిగిన రాష్ట్ర స్థాయి సూపర్ సెవెన్ క్రికెట్ పోటీల్లో తృతీ య బహుమతి సాధించి సత్తా చాటారు. ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ మురళి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

## రైతు బజారులో సబ్సిడీ ధరలకు వస్తువులు అందజేసిన ఎమ్మెల్యే



**కావలి, జులై 17 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని రైతు బజారులో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప కుమార్‌రెడ్డి సోమవారం సందర్శించారు. రైతు బజారు ఆవరణలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో సబ్సిడీ ధరలకు టమాటాలు, గోధుమలు, కందిపప్పును ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడారు. టామాటాలు, కందిపప్పు, గోధుమలు బయట మార్కెట్‌లో ధరలు విపరీతంగా వున్నాయన్నారు. అందుచేత పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం సబ్సిడీతో తక్కువ ధరలకు ఈ వస్తువుల్ని పంపిణీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ ఆఫీసర్ స్వరూపరాణి, వైసిపి నేతలు పాల్గొన్నారు.

## స్పందన తీరుతెన్నుల్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, జులై 17 ప్రభాతవార్త** కావలి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. స్పందన తీరుతెన్నుల్ని పరిశీలించి ఆయన అర్జీదారులతో మాట్లాడారు. స్పందన కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆర్డీవో వి.కె.శీనానాయక్‌తో చర్చించారు. స్పందన అర్జీదారుల సమస్యల్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవోను కోరారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మోటారు బైకులను డీకున్న కారు ఒకరు మృతి



**బుచ్చి జులై 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని కాగులపాడు వద్ద జాతీయర హదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుం ది. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మే రకు నెల్లూరు నుండి బుచ్చి వైపు వస్తు న్న కారు,బుచ్చి నుండి నెల్లూరు వైపు వెళుతున్న రెండు బైకులను వేగంగా ఢీకొనడం జరిగిం ది. బైకులలో ప్రయాణిస్తున్న నలుగురు వ్య క్తులలో ఒకరు అక్కడిక్కడే మృతి చెందాడు. మరో ముగ్గురుకి తీవ్రగాయాలు అయ్యాయి. మృతి చెందిన వ్యక్తి ఉదయగిరికి చెందిన బేల్దారి మేస్త్రీ రవిగా గుర్తించారు. కారు నడుపుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హైకోర్టు న్యాయవాది మువ్వల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, జులై 17 ప్రభాతవార్త** కావలి పట్టణ దేవి థియేటర్ వీధిలో వున్న హై కోర్టు న్యాయవాది మువ్వల నివాసానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమా ర్‌రెడ్డి సోమవారం వెళ్లారు. ఇటీవల ము వ్వల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ము వ్వల కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. మువ్వల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కాటా సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచి అన్ని సౌకర్యాలు కల్పించాలి




**నెల్లూరు కార్పొరేషన్, జూలై 17, ప్రభాతవార్త** జిల్లాలోని జగనన్న కాలనీల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో దశలవారీగా పురోగతితో పాటు నిధులు వినియోగం ఎక్కువగా జరిగేలా, నిర్ధేశించిన లక్ష్యం మేరకు క్షేత్రస్థాయిలో పనుల్లో వేగం పెంచాలని, అన్ని సౌకర్యాలు కల్పించేందుకు శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి ఎంపీడీఓలు, హౌసింగ్ డీఈలు, ఏఈలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లే అవుట్లలో నీటి సమస్య పరిష్కారానికి బోర్లు, మోటార్లు ఏర్పాటుకు రూ.14కోట్లు కేటాయించామని చెప్పారు. బోర్లు ఏర్పాటుచేసి విద్యుత్ కనెక్షన్లు ఇచ్చిన పని జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సిమెంటు, స్టీలు తీసుకుని పని మొదలు పెట్టని లబ్ధిదారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని, వారు ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టేలా చూడాలన్నారు. అలాగే పొదుపు సంఘాల ద్వారా రుణాలు పొంది, సొంతమునకు వాడుకున్న వారిని పిలిపించి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీఓలు ప్రత్యేక దృష్టి సారించి ఆర్‌డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారుల ద్వారా పనులు జరిగేలా పర్యవేక్షించాలన్నారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడంలో నెల్లూరు కార్పొరేషన్ పనితీరు బాగుందని, మిగిలిన మండలాల్లో కూడా గృహనిర్మాణాలు దశలవారీగా పురోగతి వచ్చేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సొంత స్థలాల్లో ఇల్లు మంజూరైన లబ్ధిదారుల్లో ఇంకా నిర్మాణాలు మొదలుపెట్టని వారందరూ ఇంటి నిర్మాణాలు మొదలు పెట్టేలా చర్యలు చేపట్టాలన్నారు. లేఅవుట్లలో ఎక్స్పెండిచర్ భాగా పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో గృహనిర్మాణ ఇన్‌ఛార్జి పీడీ నాగరాజు, డీఆర్‌డీఏ పీడీ సాంబశివరావు, మెప్మా, డ్వామా పీడీలు రవీంద్ర, వెంకటరావు, సీఈఓ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.